ANDHRA JYOTHI

5 MAY 2020

## యానాంలో మద్యం విక్రయాలకు

# నో సిగ్నల్!

**ఆంధ్ర వైపు యానాం మందుబాబులు**

యానాం, మే 4: మద్యం అమ్మకాలకు కేంద్రం అనుమతి ఇచ్చినా పుదుచ్చేరి ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. దీంతో యానాంలో మద్యం విక్రయాలు జరగలేదు. ఇక్కడ మద్యం షాపులన్నీ మూసి ఉన్నాయి. దీంతో యానాం వాసులు కొందరు సరిహద్దు తూర్పుగోదావరి జిల్లాకు వెళ్లారు.




SAKSHI

5 MAY 2020

## హర్యానా నుంచి తిరుగుముఖం

యానాం: హర్యానా రాష్ట్రంలోని నవోదయ విద్యాలయంలో చదువుతూ లాక్‌డౌన్‌తో అక్కడ చిక్కుకుపోయిన 15 మంది యానాం విద్యార్థులను తీసుకు వచ్చేందుకు యానాం అధికారులు చర్యలు చేపట్టారు. హర్యానా అధికారులు విద్యార్థులను మధ్యప్రదేశ్ వరకూ తీసుకు వస్తారు. అక్కడి నుంచి విద్యార్థులను యానాం తీసుకు వచ్చేందుకు బస్సును పంపినట్లు పరిపాలనాధికారి శివరాజ్ మీనా సోమవారం విలేకరులకు తెలిపారు.

ANDHRA PRABHA

5 MAY 2020

## ఇతర ప్రాంతాల నుంచొచ్చిన వారికి కరోనా పరీక్షలు

**యానాం, ప్రభన్యూస్ :** యానాం నియోజకవర్గంనికి చెందిన పలువురు ఉపాధి, విద్య, వైద్యం తదితర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లి లాక్ డౌన్ నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న వారికి కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు తిరిగి స్వగ్రామాలకు చేరుకోవడంతో వీరిని 14 రోజులపాటు క్యారం టైన్ లో పెట్టి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది వీరికి కరోనా వైరస్ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు క్వారంటైన్ ప్రాంగణంలో పలు వురికి ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది లాబరేటరీ సిబ్బందితో కరోనా నిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు.